ప్రజాశక్తి

గురువారం 10 అక్టోబర్ 2024 8 పేజీలు

ఎన్టీఆర్ కృష్ణా

నేటి అలంకరణ

శ్రీ దుర్గా దేవి

జ్యోత్స్న భౌతికకాయంపై సిపిఎం పతాకాన్ని కప్పుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, జ్యోత్స్న భర్త సుంకర రాజేంద్రప్రసాద్ తదితరులు

చైతన్య దీప్తి జ్యోత్స్న

- పలువురు ప్రముఖుల నివాళి
- భౌతికకాయాన్ని సందర్శించిన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - విజయవాడ : సమాజ చైతన్య దీప్తి జ్యోత్స్న మృతి మహిళా, వామపక్ష, అభ్యుదయ ఉద్యమాలకు తీరనిలోటని పలువురు నేతలు పేర్కొన్నారు. వామపక్ష భావాలతో మహిళల సమస్యలపై తుది శ్వాస వరకూ కృషి చేశారని కొనియాడారు. రాజస్థాన్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన అమరావతి బాలోత్సవ్ కమిటీ కార్యదర్శి, తరుణీతరంగాలు ప్రధాన కార్యదర్శి, సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ) వ్యవస్థాపకురాలు, ప్రముఖ (మిగతా 2లో)

ఇంద్రకీలాద్రి కిటకిట

దర్శనం చేసుకున్న సిఎం, డిప్యూటీ సిఎం

మూలానక్షత్రం సందర్భంగా బుధవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న విజయవాడ కనక దుర్గమ్మను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు. సిఎం చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు దుర్గమ్మకు పట్టు వస్త్రాలను సమర్పించారు. మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు తదితరులు దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ తన కుమార్తె ఆద్యతో కలిసి ఆలయానికి వచ్చారు. దర్శనం చేసుకున్న వారందరికీ దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్.రామారావు ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పండితులు వేదాశీర్వచనం అందజేశారు. మరోవైపు దుర్గమ్మ జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున యాత్రికులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే దర్శనాలకు అవకాశం కల్పించడంతో బారులు తీరారు. లక్షలాది మంది కృష్ణానదిలో స్నానాలు ఆచరించారు.

Simha Motors Pvt. Ltd.
Ramchandra Nagar,
Opp. NTR Health University,
VIJAYAWADA. GUNTUR
Cell: 8688836533, 8688836566

టెండరుదారులను అడ్డగిస్తే ఊరుకోం : ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హెచ్చరిక వార్త 3లో



కన్నీటి వీడ్కోలు

స్త్రీ శక్తి రూపాన్ని నిజం చేస్తూ...
నవతరం మార్గదర్శిగా అందరికీ
స్ఫూర్తి నిచ్చిన మీరు, మీ ఆశయాలు
సజీవంగా మా హృదయాలలో
ఎల్లప్పుడూ నిలిచి ఉంటాయి.

శ్రీమతి గుళ్ళపల్లి జ్యోత్స్న

సుంకర రాజేంద్రప్రసాద్
ప్రముఖ న్యాయవాది,
బార్‌కౌన్సిల్ మెంబర్, ఐలు అఖిల భారత వర్కింగ్ ప్రెసిడెంట్

సుంకర ఆశిష్ - ప్రీతి రిషాన్, స్వియ	సుంకర అనీష్ - సాయి ప్రశాంతి రియాన్
(Late) సిహెచ్.కె.వి.ప్రసాద్ - చంద్రావతి	గుళ్ళపల్లి సురేంద్ర - అరుణ సురేంద్ర
గుళ్ళపల్లి జతీంద్ర - శైలజ	(Late) సుంకర భాస్కరరావు - ఇందిర

కామినేని కృష్ణారావు - కమల

శ్రీమతి గుళ్ళపల్లి జ్యోత్స్న గారి భౌతికకాయాన్ని ఆమె నిర్ణయం ప్రకారం వైద్య పరిశోధనల కోసం నేడు (10-10-2024) మధ్యాహ్నం 3 గంటలకు వారి ఇంటి వద్దనే ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ వారికి అప్పగించటం జరుగుతుంది.

కిడ్నీవ్యాధితో మరొకరు మృతి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలంలో బుధవారం కిడ్నీవ్యాధితో మరొకరు మరణించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎ.కొండూరు తండాకు చెందిన భూక్యా ఆదినారాయణ (37) రెండేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వారం రోజుల నుండి వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో విజయవాడలోని ఓ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదినారాయణ బుధవారం తెల్లవారు జామున మరణించాడు. మతుడికి భార్య ముగ్గురు సంతానం ఉన్నారు. మతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కుమార్ నాయక్ సందర్శించి నివాళులర్పించారు. మతుని కుటుంబానికి మట్టి ఖర్చులు రూ.10,వేలు అందించి, ఎక్స్‌గ్రేషియా రూ 10 లక్షలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జ్యోత్స్నకు జెవివి నేతల నివాళి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమరావతి బాలోత్సవ్ కమిటీ కార్యదర్శి, తరుణీతరంగాలు ప్రధాన కార్యదర్శి, సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ) వ్యవస్థాపకురాలు గుళ్ళపల్లి జ్యోత్స్న మృతికి జన విజ్ఞాన వేదిక నేతలు సంతాపం తెలిపారు. బుధవారం విజయవాడలో ఆమె భౌతికకాయన్నిజెవిని రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్, ఎస్.ఎన్.రమేష్, వెలగ శ్రీనివాస్ తదితరులు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సైన్స్ కార్యక్రమాలకు మద్దతు ఇచ్చేవారని గుర్తుచేసుకున్నారు. యువతలో శాస్త్రీయ ఆలోచన పెంచేందుకు విజయవాడలో శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలను జెవివి రిసోర్స్ పర్సన్స్‌తో నిర్వహించారని తెలిపారు. సేఫ్ సంస్థతో కలిసి విజయవాడ బుక్ ఫెస్టివల్‌లో పిల్లల వేదికను జెవివి నిర్వహించిందని తెలిపారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు డాక్టర్ గేయానంద్, ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆమె మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

దుర్గగుడి సీనియర్ అసిస్టెంట్ రత్నా రెడ్డి సస్పెన్షన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి సీనియర్ అసిస్టెంట్ రత్నా రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. మూలానక్షత్రం రోజు బుధవారం శ్రీ సరస్వతీ దేవి అలంకృత దుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చిన వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్‌కు ప్రొటోకాల్ లేకపోయినా దుర్గగుడి సీనియర్ అసిస్టెంట్ రత్నారెడ్డి అంతరాలయం గేటు తాళాలు తీసి దర్శనం కల్పించినట్లు సీసీ కెమెరాల్లో దేవస్థానం ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో రత్నారెడ్డిని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేశారు.

అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట చర్యలు : హోం మంత్రి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : యాత్రికులకు, భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట చర్యలు చేపట్టామని, క్యూ లైన్‌లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. బుధవారం ఉదయం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజు సరస్వతి దేవి అలంకరణలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ వంగలపూడి అనిత దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం అమ్మవారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేశారు. అనంతరం ఆమె మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం రోజు నుండి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అని అన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు పటిష్ట చర్యలు తీసుకున్నామని ఆమె అన్నారు. కొండ దిగవ నుంచి పైవరకు ఉన్న భక్తుల క్యూ లైన్‌లను పరిశీలించుకుంటూ భక్తులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నానని, ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించే దిశగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. శరన్నవరాత్రులలో అత్యంత విశేషమైన మూలా నక్షత్రం రోజు భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని రద్దీని నియంత్రించేందుకుగాను తాము ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసామని ఆమె అన్నారు. క్యూలైన్లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దర్శనం సాఫీగా జరుగుతుందని భక్తులు తమతో స్వయంగా అనటం తనకు ఎంతో సంతోషం కలిగించిందని ఆమె అన్నారు. తాను కూడా సామాన్య భక్తురాలు వలె అంతరాలయంలోనికి వెళ్లకుండా సాధారణ దర్శనం చేసుకున్నానని తెలిపారు. త్రాగునీరు, మజ్జిగ, పాలు వంటి అన్ని వసతులు కల్పించడం జరిగిందని ఎక్కడా ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించామని చెప్పారు.

జ్యోత్స్న భౌతికకాయం వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు, ఐద్వా నేతలు

చైతన్య దీప్తి జ్యోత్స్న

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాది, అల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అధ్యక్షులు, ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్ సతీమణి గుళ్ళపల్లి జ్యోత్స్న (65) భౌతికకాయాన్ని బుధవారం ఉదయం విజయవాడ తీసుకొచ్చారు. జ్యోత్స్న భౌతికకాయాన్ని చూసి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. బాధాతప్త హృదయంతో తల్లడిల్లారు. ఉబికివస్తున్న దుఖంతో కన్నీటిపర్యంతమయ్యారు. సీతారాంపురంలోని ఆమె స్వగృహం వద్ద ఉంచిన భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు సందర్శించి నివాళులర్పించారు. వివిధ పార్టీల శ్రేణులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. శోకచంద్రంలో ఉన్న ఆమె భర్త రాజేంద్రప్రసాద్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ మంత్రి ఆలపాటి రాజా, మాజీ ఎంఎల్ఎ, వైసిపి నాయకులు మల్లాది విష్ణు, కృష్ణాజిల్లా జడ్‌పి మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, ఎంబివికె బాధ్యులు బిఆర్ తులసీరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు పి అజయ్‌కుమార్, బి రోజా, ముజఫర్ అహ్మద్, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ తదితరులు జ్యోత్స్న భౌతికకాయంపై పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త, జ్యోత్స్న వియ్యంకుడు కోగంటి సత్యం, లతా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రమోద్, ప్రముఖ డాక్టర్లు మాకినేని కిరణ్, డాక్టర్ సూరపనేని సుధాకర్, చుక్కపల్లి తిరుమలరావు, లయోలా కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు సిఎస్ దాస్ తదితరులు జ్యోత్స్నకు నివాళులర్పించారు. సిద్దార్ధ లా కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌బాబు, బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గంటా రామారావు, బార్ కౌన్సిల్ సభ్యులు సుదర్శనరావు, ముప్పాళ్ల సుబ్బారావు, ఎస్ మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, ఐఎఎల్ జాతీయ అధ్యక్షులు, బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్‌కుమార్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎవి.శేషశాయి, సీనియర్ న్యాయవాది ఎబి రాజేంద్ర ప్రసాద్, బార్ అసోసియేషన్ నాయకులు కిలార్ జయరామ్, సూరాబత్తుని మల్లేశ్వరరావు, సివిల్ లిబర్టీకమిటీ (సిఎల్‌సి) నంబూరు శ్రీమన్నారాయణ, ఎపి సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ నాయకులు పివి సురేష్‌కుమార్, తెలంగాణా మహిళా న్యాయసలహా కమిటీ కన్వీనర్ సిహెచ్ శైలజ, బిసి వెల్ఫేర్ అడ్వకేట్స్ సంగయ్యగౌడ, ఐలు రాష్ట్ర రాష్ట్ర నాయకులు ఎస్ రమేష్, సిహెచ్ రమేష్, వి.రాజారత్నం, హైకోర్టు కమిటీ కార్యదర్శి వై రమేష్, కృష్ణా జిల్లా కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, విజయవాడ బార్ కౌన్సిల్ సభ్యులు మల్లేశ్వరరావు, టిడిపి లీగల్ సెల్ నాయకులు చేకూరి శ్రీపతిరావు, న్యాయవాది నిమ్మగడ్డ దుర్గాప్రసాద్ తదితరులు జోత్స్న భౌతికకాయంపై పుష్పగుచ్చాలుంచి నివాళులర్పించారు. సిపిఎం విజయవాడ సిటీ కమిటీల నాయకులు భూపతి రమణారావు, బోయి సత్యబాబు, పి కృష్ణ, వివిధ ప్రజా సంఘాల నేతలు యువి రామరాజు, కె.సరోజ, గాదె ఆదిలక్ష్మీ, ఎస్.సీతారాములు, బోస్, డివి రాజు, గోళ్ల నారాయణరావు, గుండు నారాయణరావు, సిపిఐ నాయకులు దుర్గాంబ, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు తదితరులు జ్యోత్స్నకు నివాళులర్పించారు. మాజీ ఎంఎల్ఎ, ఐద్వా సీనియర్ నాయకురాలు పుతుంబాక భారతి సంతాపం తెలిపారు.

జ్యోత్స్న భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఆమె కుమారులు అశీష్, అనీష్, కోడళ్లు ప్రీతి, శాయి ప్రశాంతి తదితరులు

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, AT VIJAYAWADA
O.S. NO. 344/2015

Between :
Kolli Sri Lakshmi ..... Plaintiff
and
Kilaru Kamala Kumari anothers ... Defendants

6th Defendant :
Yanamadala Ratnalu, W/o Bhaskara Rao, R/o D.No. 50-50, Gollanapalli Village, Gannavaram Mandal, Krishna District.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదులపై దావా షెడ్యూలాస్తిని పిటీషన్ కోరుచూ దాఖలు చేసుకొని యున్నాను, సదరు దావాలో 6వ ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. 28-10-2024 వ తేదీన ఉదయం 10-30 గం.లకు 6వ ప్రతివాది స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన వలెను.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

విజయవాడ.
ది.8-10-2024.

M.V.Vijaya Kumar,
P.Suneetha,
Advocate for Plaintiff
Suryaraopet, Vijayawada.

In the court of the Hon'ble VIII th Addl District judge at Vijayawada
M.V.O.P No: 440/2022
Between:-
1) Inturi Anjani Devi and 3 others. ....Petitioners
And
Yadavalli Madhan Mohan, and 2 others . ...Respondents.
To, R1: Yadavalli Madan mohan, S/o Hindu aged 25 years driver of crime vehicle bearing No. TS O8 FK1800, R/o D.No.1-99, Gudem Road, Poranki (V) Penamaluru Mandal, Krishna dt.
R2: Vanka Sarat Kumar, S/o V.Parandhamaih, Hindu aged 40 years, owner of crimed vehicle Bearing No.TS O8 FK1800, R/o bhavyas Tulasivanam Ground floor, G-block, Usha Mullapudi Hospital Road, Kukatpally, Medchal dt, T.S-500055.

పై నెంబరు కోర్టులోని యం.వి.ఒ.పి పిటీషన్ నందు ఆర్-1,ఆర్-2లు అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.29-10-2024నకు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, లేక మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల అభ్యంతరములు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షంగా కోర్టువారు తీర్మానం చేయుదురు అని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది. 29-10-2024

ఇట్లు
ఐ.ప్రణవ ప్రకాష్, న్యాయవాది,
కన్నావారి వీది, గవర్నరు పేట
విజయవాడ-2. ఫోన్:9246478897

దాక్యుమెంట్స్ పోయినవి

కృష్ణాజిల్లా, పెనమలూరు, డోర్ నెం.12-306 నివాసితులైన బలుసు జయలక్ష్మి W/o బలుసు శ్రీ రామక్రిష్ణ కు సంబంధించిన పోరంకి గ్రామం, సర్వే నంబర్ -451/1 లోని 149.5 చదరపు గజాలలోని ఖాళీ స్థలానికి సంబంధించిన డాక్యుమెంటు నెంబర్. 651/2001 మరియు లింక్ డాక్యుమెంట్ నెంబర్. 2439/1997 లు గల డాక్యుమెంట్స్ అక్టోబర్ 7న బైక్ పై వెళుతుండగా విజయవాడలోని లెనిన్ సెంటర్ వద్ద పోయినవి. దొరికిన వారు ఈ అడ్రస్ కు తెలియజేయగలరు.

బలుసు రామకృష్ణ,
డోర్ నెంబర్.12-306,
పెనమలూరు, కృష్ణాజిల్లా
ఫోన్ నెంబర్ -8919317687

S.S.C.ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది.

నేను అనగా ముత్తవరపు శ్యామ్ కుమార్, S/o శ్రీను, డి.నెం. 3-12, పొన్నవరం, వీరులపాడు మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా, ఎ.పి. తెలియజేయు నదేమనగా నేను పొన్నవరం నుండి వీరులపాడుకు వెళు ఒడగా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్సే జారి చేయబడిన నా ఒరిజినల్ ఎస్.ఎస్.సి. మార్క్స్ మెమో (రోల్ నెం.1915119666) పోయినది. ఎంత వెతికి ననూ దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు తెలియజేయవల్సిందిగా కోరడమైనది.

ముత్తవరపు శ్యామ్ కుమార్, S/o శ్రీను,
డోర్.నెం. 3-12, పొన్నవరం,
వీరులపాడు మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.
సెల్ నెం : 8523008210

ప్రకటన

నా క్లయింట్ మట్టుపల్లి లక్ష్మీ, భర్త : ప్రసాదరావు, డోర్ నెం. 29-7-47, విష్ణువర్ధన్‌రావు వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2. వారి సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ ది. 21-9-2024వ తేదీన తన పేరుతో ది. 13-3-2013వ తేదీన Doc No. 3092/2013 నల్గొండజిల్లా, సూర్యారావుపేట, సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో దురాజుపల్లి గ్రామంలో ప్లాట్‌నెం. 338, విస్తీర్ణం-200 చ.గ.గా గల ఒరిజినల్ దస్తావేజును గవర్నర్‌పేట, సివిల్‌కోర్టు కాంపౌండ్‌లో జిరాక్స్ పాయింట్ వద్దకు జిరాక్స్ తీయించుకొనుటకు ప్లాస్టిక్ కవర్‌లో తీసుకొని వచ్చుచుండగా మార్గమధ్యలో జారి పడిపోయినది. తదుపరి వెంటనే నా క్లయింటు చుట్టుపక్కల వెదికిననూ కానరాలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల నాకుగానీ, నా క్లయింటుకుగాని అంద జేయవలసినదిగా యావన్మందికి తెలియజేయట మైనది. సదరు దస్తావేజుపై ఎవరైనా ఎటువంటి లావాదేవీలు జరిపినా అవి చెల్లనేరవనియు, నా క్లయింటుపై ఎటు వంటి బైండోవర్ కానేరవు అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది.

Md.Khaleelullah,
Advocate,
Help Hospital Road,
Governorpet, Vijayawada-2.
Cell : 94401 74246

In the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 171/2023

Between:
M/s. Shriram Chits Pvt. Ltd., Kakinada Branch, Rep. by its Divisional Manager / G.P.A. Holder ***...Disputant***
AND
Jonnakuti Jaya Sri and Others ***...Opponents***

Opp-1: Jonnakuti Jaya Sri, W/o. B.Anand Kumar, age 55 years, School Assistant, PSMC Girls High School, Vijayawada, Resident of Door No: 69-4-12, Ambedkar Nagar Patamata, Vijayawada - 520001.

Opp-2: Boddu Anand Kumar, S/o. Ratna Bhushnam, age 55 years, Assistant Para Medical Officer, Govt. Leprasy Control Unit, Kesarapalli, Gannavaram, Vijayawada. Door No. 69-4-12, Ambedkar Nagar, Patamata, Vijayawada - 520001.

Opp-3: Inturi Suresh, S/o. Rosayya, aged 45 years, Business it Assesee, Door No. 25-109/113, FFI, Sai Balaji Residency, Sai nagar, Putta Road, Ramalingeswara nagar, Vijayawada - 520013.

Opp-4: Chigurupati Rajesh Kumar, S/o. Parandamayya, aged 38 years, It Asses Resident of Door No: 1-126, Syndicate Bank Colony, Ramavarappadu, Vijayawada - 521108.

...Opponents

డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బకాయి మొత్తము **రూ. 5,03,586/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 1 టు 4 అపోనెంట్స్ అయిన మీకు పైన తెల్పిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాలు ప్రకారం ఈ పేపరు ప్రకటన నోటీసు ఇవ్వడము జరిగినది. కావున మీరు **ది. 16-10-2024వ తేదీన ఉదయం గం॥ 11 లకు** స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణ తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. లేనిచో పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

వేలం ప్రకటన
మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No.87/2023 in O.S. No. 05/2019

బిట్వీన్ :
చింకా చైతన్య ....D.Hr.
మరియు
మద్రి నాగమల్లేశ్వరమ్మ .... J.Dr.

పై నెంబరు ఇ.పి.లో J.Dr. చెల్లించవలసిన డిక్రీ బాకీ మరియు వగైరాల వసూలు నిమిత్తం ది. 01-11-2024న ఉదయం 10-30 గం.ల నుండి పైన తెలిపిన కోర్టువారి యెదుట J.Dr. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వున్న E.P. షెడ్యూలు దాఖలా యీ దిగువ ఆస్థిని వేలం వేయబడును. కావున కావలసిన వారు పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు : కృష్ణాజిల్లా బందరు స॥రి॥ వారి యిలాకా మచిలీపట్నం టౌన్, చెమ్మనగిరి పేట, మున్సిపల్ వార్డు నెం.11, డోర్ నెం.11/255, మున్సిపల్ అసెస్మెంటు నెం.13653, చ॥గ॥ 297 లేదా చ॥మీ॥ 248.292ల నందు గల సెంట్రల్ టైల్స్ రూఫ్డ్ ఇంటికి హద్దులు.
తూర్పు : తమ్మన శ్యామ్ గారి ఇల్లు, స్థలము.
దక్షిణం : జాయింటు నడకదారి
పడమర : దేవత రమావతిగారి ఇల్లు, స్థలము.
ఉత్తరం : యిమ్మడి సుబ్బారావు గారి ఇల్లు, స్థలము.
యీ హద్దుల మధ్య చ॥గ॥ 297లు లేదా చ॥మీ॥ 248.292 ల స్థలం నందు గల సెంట్రల్ టైల్స్ రూఫ్డ్ ఇల్లు మరియు అన్ని ఇనిస్ట్రిమెంట్స్, లెట్రిన్, బాత్‌రూమ్, రెండు కరెంటు సర్వీసులు, మీటరు డిపాజిట్, మున్సిపల్ పంపు వగైరా
డి.హెచ్‌ఆర్. విలువ : రూ.50,00,000/-
అమీనా విలువ : రూ.82,00,000/-
మార్కెట్ విలువ : ల్యాండు + స్ట్రక్చర్ = రూ.81,67,500+రూ.9,45,000 = 91,12,500/-
వేలం తేది : 01-11-2024
మచిలీపట్నం
ది.10-10-2024

ఎస్.నగధర్‌నాథ్
ఎండి. ఖాజామొయినుద్దీన్
డి.హెచ్‌ఆర్.తరఫు న్యాయవాదులు
సెల్ నెం : **9160509395.**

టెండరుదార్లను అడ్డగిస్తే ఊరుకోం

ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసచౌదరి

మాట్లాడుతున్న శ్రీనివాసచౌదరి

ప్రజాశక్తి-గన్నవరం: ఉమ్మడి కృష్ణాజిల్లాలో మద్యం దుకాణాల లైసెన్సు కోసం ఆసక్తి కలిగిన ప్రతిఒక్కరు స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వై.శ్రీనివాసచౌదరి తెలిపారు. స్థానిక కొత్తపేటలోని రోటరీ ఆడిటోరియంలో జరుగుతున్న మద్యం దుకాణాల లైసెన్సుకు దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో 236 మద్యం దుకాణాలకుగాను ఈ నెల 8వ తేదీ వరకు 4,633 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. వీటిలో ఎన్టీఆర్ జిల్లాలో 113 షాపులకు 3,276, కృష్ణాజిల్లాలో 123 షాపులకు 1,357 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్, హైబ్రిడ్, ఆఫ్లైన్ పద్ధతుల్లో స్వీకరిస్తున్నట్లు చెప్పారు. పట్టణ ప్రాంతాలతో పోల్చితే గ్రామీణ ప్రాంతాల నుండి దరఖాస్తులు తక్కువగా వస్తున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 11వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు. ఈ నెల 14వ తేదీన మచిలీపట్నంలోని నోబుల్ కళాశాల, ఇబ్రహీంపట్నంలోని శ్రీస్వర్ణ కళ్యాణ మండపంలో డ్రా ద్వారా లైసెన్సును కేటాయించనున్నట్లు తెలిపారు. కొన్నిచోట్ల సిండికేట్లుగా ఏర్పాడి ఇతరులు దరఖాస్తులు వేయకుండా అడ్డుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎక్కడైన దరఖాస్తుదారులను బెదిరించిన, అడ్డగించిన తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సదరు వ్యక్తులకు పోలీస్ భద్రత కల్పించి స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 16 ఎక్సైజ్ స్టేషన్ల వద్ద పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు.సుబ్బారావు, ఎక్సైజ్ సిఐ డి.సురేఖ పాల్గొన్నారు.

వేధింపులు ఆపాలని

టిడ్కో లబ్ధిదారుల వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: టిడ్కో లబ్ధిదారులను బ్యాంకు మేనేజర్లు వేధించడం ఆపాలని సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్ అన్నారు. బుధవారం ఉయ్యూరు నగర పంచాయతీలో పలు సమస్యలను అర్జీ ద్వారా ఉయ్యూరు కమిషనర్ పాయసం వెంకటేశ్వరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఉయ్యూరు పట్టణంలోనే ఐదో వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని, ఈ నేపథ్యంలో దోమల బెడద పెరిగిందని, వీధిలైట్లు వెలగడంలేదని చెప్పారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారులు ఎవరు బ్యాంకులకు తీసుకున్న రుణం తిరిగి కట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. లబ్ధిదారులకు వారికి కేటాయించిన ఇల్లు పంపిణీ చేసినప్పుడే బ్యాంకులకు రుణాలు చెల్లించాలన్నారు. లబ్ధిదారులకు ఇళ్ళ కేటాయించకుండా బ్యాంక్ మేనేజర్లు రుణాలు కట్టమని అడగడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎన్ ప్రశాంతి, నిమ్మది నాగమణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోడూరు

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన కోడూరు మండల శివారు చింతకోళ్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం జరుగువానిపాలెం గ్రామానికి చెందిన అప్పికట్ల పోతురాజు (48) చింతకోళ్ల గ్రామంలో రొయ్యల చెరువుల వద్ద గడ్డి కోసేందుకు కూలీ పనికి వెళ్లాడు. గడ్డి కోసే క్రమంలో కత్తికి విద్యుత్ వైర్ తగిలి షాక్కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. పోతురాజు భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ కె.చాణిక్య తెలిపారు.

గన్నవరం సమస్యలపై లోకేష్‌కు వినతి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలోని పలు సమస్యలను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రాష్ట్ర మంత్రి లోకేష్ దృష్టికి బుధవారం తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు తీరు, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలపై మంత్రి నారా లోకేష్‌కు వివరించారు. వరదల కారణం గా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధికి రూ.14,26,821 చెక్కును లోకేష్‌కు అందజేశారు. ప్రతిష్టాత్మకమైన ఐఐఐటి హైదరాబాద్ శాఖను గన్నవరం లో నెలకొల్పాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందించారు. ఈ శాఖ ఏర్పాటు ద్వారా గన్నవరం అభివృద్ధి గణనీయంగా వేగవంతం అవ్వటం తో పాటు రాష్ట్రంలో ఐటీ రంగం వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఎంపీపీ స్కూల్ విద్యార్థులు తరగతి గదులు అధ్వానంగా ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీలైనంత త్వరగా నాలుగు తరగతి గదులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గం లోని పలు పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. యార్లగడ్డ వినతికి సానుకూలంగా స్పందించిన లోకేష్ తదుపరి సమావేశంలో చర్చించి ట్రిపుల్ ఐటి ఏర్పాటుకు కృషి చేస్తానని, పాఠశాల తరగతి గదుల నిర్మాణంకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

గోఖలే మరణం టిడిపికి తీరనిలోటు : అనురాధ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గూడూరు మాజీ జెడ్పీటీసీ మెంబర్, టిడిపి నాయకులు చిలుకోటి గోపాల కృష్ణగోఖలే మరణం పార్టీకి తీరనిలోటని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. చిలుకోటి గోపాల కృష్ణగోఖలే ఇటీవల మరణించగా గద్దె అనురాధ బుధవారం గూడూరు మండలం చిట్టిగూడూరు గ్రామంలోని గోపాలకృష్ణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత గోపాలకృష్ణ గోఖలే చిత్రపటానికి గద్దె అనురాధ మరియు టిడిపి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ నందమూరి తారకరామారావు టిడిపి స్థాపించిన నాటి నుంచి గోపాలకృష్ణ గోఖలే పార్టీ అభివృద్ధి కోసం పని చేశారన్నారు. సమాజ అభ్యున్నతి కోసం అనేక మంచి కార్యక్రమాలు చేశారన్నారు. సుమారు 300కు పైగా కులాంతర వివాహాలు నిర్వహించి గొప్ప సంఘసంస్కర్తగా పేరుతెచ్చుకున్నారన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో విజయవాడ కనకదుర్గ గుడి బోర్డు మెంబర్గా పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి సభ్యులు లంకె నారాయణ ప్రసాద్, కొల్లూరి వెంకటేశ్వరరావు, పైడిపాముల కృష్ణకుమారి, దాసరి కరుణజ్యోతి, వాసిరెడ్డి రామకృష్ణప్రసాద్, దిరిశాల వెంకట కృష్ణారావు, ఒడుగు తులసీరావు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా కృష్ణకుమారి

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యురాలుగా జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త బచ్చు కృష్ణకుమారిని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నియమించడం పట్ల ఆ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం కృష్ణకుమారిని ఆ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తూ పార్టీకి సేవలు అందించినందుకు కృష్ణకుమారికి ఈ గుర్తింపు వచ్చిందన్నారు. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, రాజనాల వీరబాబు, అన్నపురెడ్డి ఏసుబాబు, ఆళ్లమల్ల చందు తదితరులు కృష్ణకుమారికి శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల రుణాల రీషెడ్యూల్‌కు అవకాశం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సంభవించిన వరదలకు పంటలు దెబ్బతిన్న రైతులు వారు తీసుకున్న పంట రుణాలు రెండు సంవత్సరాల వరకు రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తీసుకున్న పంట రుణాలు తిరిగి చెల్లింపు మారిటోరియం (తాత్కాలిక నిషేధం)తో కలిపి రెండు సంవత్సరాల వరకు పొడిగింపు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. ఈ విధంగా చేసుకుంటే రైతుల నుండి అదనంగా ఎలాంటి జరిమానా వడ్డీ వసూలు చేయడం జరగదన్నారు.ఈ సౌకర్యం వర్తించాలంటే సంబంధిత పంట రుణము చెల్లించే గడువు దాటిపోయి ఉండకూడదన్నారు.కావున జిల్లాలో పంట రుణాలు తీసుకున్న రైతులు వారికి సంబంధించిన బ్యాంకులను సంప్రదించి వారి పంట రుణాలను రీ షెడ్యూల్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.అలాగే బ్యాంకర్లు కూడా వారిని సంప్రదించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా అన్ని విధాల సహకారం అందించి వారి పంట రుణాలు రీ షెడ్యూల్ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

డంపింగ్ యార్డులా బైపాస్ రోడ్డు

తిరువూరు బైపాస్ రోడ్డులో చెత్త

ప్రజాశక్తి-మైలవరం: తిరువూరు బైపాస్ రోడ్డు డంపింగ్ యార్డులా తయారైంది. స్థానికులు గృహాల్లోని వ్యర్థ పదార్థాలను, కోళ్ల వ్యర్థాలు, తదితర చని పోయిన జంతువుల కళేబరాలను తీసుకువచ్చి పోలీస్ స్టేషన్కు సమీపంలో జాతీయ రహదారి అయిన తిరువూరు బైపాస్ రోడ్డు పక్కన పడ వేస్తున్నారు. దీంతో దుర్వాసన రావడంతో సమీప గ హాల్లోని వారు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండలేని పరిస్థితి నెలకొంటుందని, అనారోగ్యానికి కూడా గురి కావాల్సి వస్తుందని పలువురు గగ్గోలు వాపోతున్నారు. మైలవరానికి 3 కిలోమీటర్లు దూరంగా గతంలో పూర గుట్ట సమీపంలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశారు. పంచాయతీ టా క్టర్లలో వీధి వీధికి తిరుగుతూ చెత్తాచెదారాన్ని పోగుచేసుకుని డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు. కొంతమంది డంపింగ్ యార్డ్ కు వెళ్లాలంటే దూరంగా ఉందని బైపాస్ రోడ్డు పక్కనే పరవేస్తున్నారు. ఈ రహదారి గుండ నిత్యం వాహన చోదకులు, స్థానికులు, ఆటోవాలాలు, బస్సులు, పలు వాహనాలు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. తిరువూరు బైపాస్ రింగ్ వద్ద నుండి విజయవాడ రింగ్ వరకు ఉన్న రహదారి పక్కన చెత్త, వ్యర్థాలను పడవేయడంతో వచ్చే దుర్వాసనకు ప్రయాణికులు సైతం ముక్కుపుటాలను మూసుకుని వెళ్లాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. అధికారులు స్పందించి జాతీయ రహదారి పక్కన వేస్తున్న వ్యర్థాలను తొలగించాలని, ఎవరైనా రహదారి పక్కన పడవేస్తుంటే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలి

ప్రజాశక్తి-గన్నవరం: ప్రభుత్వం రైతులకు ఇస్తామని చెప్పిన పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో మండల స్థాయి విస్తృత సమావేశం జరిగింది. కొలుసు శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇస్తామని చెప్పిందని, దానిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి పెట్టుబడి సాయం విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఇంకా పరిహారం రావాల్సి ఉందని, దానిని జమ చేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు జీరో వడ్డీ ఇవ్వలేదని, వెంటనే సదరు సొమ్మును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరద ప్రాంతాల్లో పంట నష్టపోయిన రైతులు రెండో పంట వేసుకునేందుకు వీలుగా విత్తనాలు సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో అవుటపల్లి సాంబయ్య, నల్లూరి ధర్మారావు, నక్క రామారావు, జాస్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సరస్వతీ దేవిగా దుర్గమ్మ దర్శనం

కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు

దుర్గమ్మను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, వన్‌టౌన్, విజయవాడ : అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజున కనకదుర్గమ్మను దర్శించుకోవడం తన అదృష్టం అని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ములా నక్షత్రం సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను ముఖ్యమంత్రి బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్.రామారావు ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ అన్నారు. వినూత్నంగా ఈ ఏడాది సేవా కమిటీ సభ్యులను నియమించి యాత్రికులకు సేవలందించేలా చేశాం అన్నారు. నవరాత్రులు ప్రారంభం నుంచి నేటి దాకా 5,85,651 మంది యాత్రికులు దర్శించుకున్నారు. బుధవారం 67,936 మంది దర్శించుకున్నారు. వారం రోజుల్లో 6,96,396 లడ్డులు తయారు చేశారు. అన్నప్రసాదం 1.07 లక్షల మందికి పంపిణీ చేశారు. 12.55 లక్షల నీళ్ల ప్యాకెట్లు, 75 వేల పాల ప్యాకెట్లు, 1.23 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించారు. సామాన్య యాత్రికులకు ఎక్కువ సమయం కేటాయించినట్లు అధికారులు తెలిపారు. దేవాలయాల సాంప్రదాయాలు, చట్టాలను, ఆనవాయితీలను గౌరవిస్తామన్నారు.

సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తన కుమార్తె ఆద్యతో కలిసి మూల నక్షత్రం పర్వదిన రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్ రామరావులు ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్‌లతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పండితులు వేదాశీర్వచనం అందజేశారు.

తెల్లవారుజాము నుంచే దర్శన ఏర్పాట్లు : కలెక్టర్ సృజన, సిపి రాజశేఖర్ బాబు

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఏడవ రోజు బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం ఇవ్వటంతో యాత్రికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తెల్లవారుజాము నుంచే దర్శనాలు కల్పించినట్లు కలెక్టర్ సృజన, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు తెలిపారు. సౌకర్యాలు, ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ నిరంతర పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం మీడియా పాయింట్ వద్ద కలెక్టర్ సృజన మాట్లాడుతూ తెల్లవారుజామున ఉదయం 12.50 గంటల నుంచి భక్తులకు అమ్మవారి దర్శనం ప్రారంభించడం జరిగిందని ఆమె అన్నారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ఉదయం 10.30 గంటల వరకు సుమారు 54 వేల మంది యాత్రికులు దర్శనం చేసుకున్నారని గంటకు సుమారు 7వేల మంది యాత్రికులు దర్శనం చేసుకున్నారని తెలిపారు.

సామాన్య యాత్రికులకే తొలి ప్రాధాన్యం

తమపై ఎంతో నమ్మకంతో గెలిపించిన రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి, పోలవరం నిర్మాణాలు అమ్మ అనుగ్రహంతో నిర్దేశిత సమయంలో పూర్తి చేస్తామని జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థను పునరుద్ధరించాలి : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పంచాయతీ రాజ్ వ్యవస్థను పునరుద్ధరణ (రివైవల్) చేసే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు .జిల్లాలోని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో బుధవారం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. గ్రామపంచాయతీల్లో చేపట్టవలసిన పనులు, పన్నుల వసూళ్ల తదితర అంశాలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిందన్నారు. మండల పరిషత్, గ్రామపంచాయతీలు స్థానిక సంస్థలు మాత్రమే కాదు, ప్రత్యేకమైన ప్రభుత్వాలు, స్థానిక వనరులు వాడుకుంటూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని అన్నారు. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభలలో గ్రామానికి ఏ ఏ అవసరాలు ఉన్నాయి జాబితా రూపొందించారని, పిఆర్ ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో గ్రామపంచాయతీ అభివద్ధి ప్రణాళికలలో గుర్తించిన పనులను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా చేపట్టాలన్నారు. ఈ నెల 14 నుండి 21వ తేదీ వరకు నిర్వహించి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ చట్టం కింద పరిపాలన ఆమోదం పొందిన పనులకు భూమి పూజ ద్వారా గ్రౌండ్ చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం అమలుకు మొబైల్ యాప్ కూడా ప్రభుత్వం ఇస్తున్నదని, ఫోటోలు అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. చేపట్టిన పనులు నాణ్యత పాటించాలని, తూతూ మంత్రంగా చేస్తే సహించమని అన్నారు. జిల్లాలో ఎక్కువగా సిసి రోడ్ల పనులు ఉన్నాయని, సిసి రోడ్లు ఎక్కువ కాలం మన్నాలంటే క్యూరింగ్ కరెక్ట్ గా చేయాలని, ఎన్ని రోజులు క్యూరింగ్ చేశారో ఆ రోడ్డు లో ప్రజల సంతకాలు తీసుకోవాలని, ఎన్ని రోజులు క్యూరింగ్ చేసారో స్వయంగా తనిఖీ చేసి ఆరా తీస్తామని అన్నారు. ఈ సమావేశంలో డిపిఒజె.అరుణ, జడ్పిసిఈఓ కే కన్నమ నాయుడు, ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సరస్వతీదేవిగా దర్శనం

గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-గుడివాడ: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా స్థానిక శ్రీభీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో, శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో శ్రీసరస్వతీదేవి అలంకారంలో, శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీవిద్య లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు యాత్రికులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి.గోపాలరావు పాల్గొన్నారు. స్థానిక పిన్నమనేని నగర్ నక్కల కాల్వ గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ నాగ దుర్గదేవి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొని చిన్నారులకు పుస్తకాలు అందించారు. ప్రజలందరిపై సకల విద్యలకు మూలమైన శ్రీ సరస్వతి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అమ్మవారి దీవెనలతో చిన్నారులు, యువత చక్కటి విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. స్థానిక శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ సరస్వతి పూజల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, దేవస్థాన ఈవో కెవి.కోపాలరావు, టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆర్టీవో జి.బాలసుబ్రమణ్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. **ఉంగుటూరు :** ఆత్కూరులోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో దర్శనం ఇవ్వడంతో యాత్రికులు తరలివచ్చారు. ఉషారామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం కళాశాలలోని సరస్వతీ దేవి విగ్రహానికి కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ఆయన సతీమణి ఉషా పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఆటపాటలతో పాటు కోలాటం చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండలంలోని వేమవరం గ్రామంలో శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రులలో భాగంగా బుధవారం శ్రీ సరస్వతి దేవి అలంకారంలో యాత్రికులకు కొండలమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం సామూహిక సరస్వతీ పూజ, సరస్వతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ కనకదుర్గమ్మ కోలాట భజన సమాజం, శ్రీ వేణుగోపాల భజన సమాజం భజన కార్యక్రమాలు జరిగాయి. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు, కొండలమ్మ మాజీ ఈవో జక్క ధర్మారాయుడు దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ నెల 10వ తేదీ గురువారం అమ్మవారి ఊరేగింపు, భారీ అన్న సమారాధన సందర్భంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, ఎస్సై సత్యనారాయణ, ఉత్సవ కమిటీతో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ సోమేశ్వరరావు తెలిపారు. **చల్లపల్లి:** మండల పరిధిలోని నడకుదురులోని ప్రాచీన శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత పృథ్వీశ్వర స్వామి దేవస్థానంలో మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవస్థాన అనువంశిక ప్రధాన అర్చక స్వామి కంఠంరాజు సాయిబాబా విద్యార్థులకు అమ్మవారి ప్రసాదంగా పలకలు, బలపాలు, పెన్సిళ్లు, ఎరేజర్లు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. సామూహిక కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అవనిగడ్డలో వేంచేసియున్న శ్రీ లంకమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారి భక్త బృందం ప్రతినిధి కూనపరెడ్డి దుర్గా వెంకట పరశురాం దంపతులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో...

ఉంగుటూరులో...

అవనిగడ్డలో...

పెయింటింగ్ పోటీల్లో కొమ్మారెడ్డి విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి: మచిలీపట్నంలోని ఎపిటిఎఫ్ భవనంలో మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ నిర్వహించిన జిల్లాస్థాయి పెయింటింగ్ పోటీలలో నలుగురు విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించగా అందులో తమ పాఠశాల విద్యార్థిని నంబూరి గీతికాప్రియ కూడా ఒకటిగా నిలిచిందని కొమ్మారెడ్డి హైస్కూల్ హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన నంబూరి గీతికాప్రియ సర్టిఫికెట్, మెడల్‌ను ముఖ్యఅతిథుల చేతుల మీదుగా తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా తమ విద్యార్థులు ముత్యాల సాయి శశాంక్, చెక్కా రేణుకు కన్సోలేషన్ సర్టిఫికెట్లు, బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, సెక్రటరి, కరస్పాండెంట్ శోభ అభినందించారు.

తులసిబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ: టిడిపి నాయకులు కామేపల్లి తులసిబాబు పుట్టినరోజు సందర్భంగా బుధవారం స్థానిక 11వ వార్డు టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌లో అన్నదానం ఏర్పాటు చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ఇబ్రహీం, దేవాది నాగేశ్వరరావు, సాయన రాజేష్, షేక్ మోబీన్, కోడూరు ప్రభు, రెడ్డి షణ్ముఖ, రెడ్డి అప్పారావు, నూర్ అహమద్, రసూల్, సయ్యద్ మొబీన్, శేషు, తోట యేసు బాబు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. స్దానిక టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వేణుగోపాల్, జగన్మోహనరావు, పెద్దు శ్రీకాంత్, నిమ్మగడ్డ సత్యసాయి, కడియాల గణేష్, పంచకర్ల మహేష్, గడ్డం ప్రకాష్ దాస్ పాల్గొన్నారు.

బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-కోడూరు: మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామ శివారు అంబటి బ్రాహ్మణయ్య వారధి వద్ద 700 కిలోల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటో, బైక్‌ను సీజ్ చేసి ఇద్దరిని అరెస్టు చేసి వారిపై కోడూరు ఎస్సై చాణిక్య ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కోడూరు పోలీస్‌స్టేషన్‌కు రాబడిన సమాచారం మేరకు బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

పేదలకు బియ్యం, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం కొండూరు గ్రామంలో బుధవారం నందిగామ చర్చి ఆఫ్ క్రీస్తు ఎడ్యుకేషన్ సొసైటీ, దూలాస్ ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 80 మంది పేద, వితంతువుల కుటుంబాలకు బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. కొండూరు – మాగల్లు మధ్య ఉన్న నక్కల వాగు రెండు రోజులు వరదలు వల్ల రాకపోకలు నిలిచి పోయాయని, ఎవ్వరూ చేయని సహాయము నందిగామ చర్చి ఆఫ్ క్రీస్తు ఎడ్యుకేషన్ సొసైటీ, దూలాస్ ట్రస్టు వారు చేశారని గ్రామ పెద్దలు కొనియాడారు. పక్షవాతంతో బాధపడుతూ మందులు కొనలేని దుస్థితిలో ఉన్న వారికి, మందులకు సరిపడ డాక్టర్ పగిడిపల్లి మణి ఆనంద్ రూ.6 వేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి దేవ సహాయం, పగిడిపల్లి జ్ఞానవరకుమార్, స్థానిక యుపి స్కూల్ హెడ్ మాస్టర్ ఎం.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

సిపిఎం మైలవరం మండల కార్యదర్శిగా సుధాకర్

ప్రజాశక్తి - మైలవరం : సిపిఎం మైలవరం మండల కార్యదర్శిగా సిహెచ్.సుధాకర్ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. సిపిఎం మైలవరం 8వ మండల మహాసభ విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం నిర్వహించారు. ముందుగా సీనియర్ పార్టీ నాయకులు వజ్రాల వెంకటరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రావుల సుబ్బారావు, సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న వాడే నిజమైన కమ్యూనిస్టు అని, పేదల పక్షాన ఉంటూ పెత్తందారులపై పోరాటం చేసేది కమ్యూనిస్టులే అన్నారు. కులం, మతం, ప్రాంతం, భేదాలతో సంబంధం లేని మానవ సంబంధాలు బలపడేలా పనిచేయటమే సిపిఎం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మైలవరం మండల కమిటీ కార్యదర్శిగా సిహెచ్ సుధాకర్, సభ్యులుగా వజ్రాల వెంకటరెడ్డి, రావూరి రమేష్, సంధి పాము ఇస్సాక్, రావుల సుబ్బారావు, గురజాల రామారావును మహాసభ ఎన్నుకుంది. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ ప్రసంగించారు. ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణకు పురస్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో కళా నిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణ మాజీ కౌన్సిలర్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు, వైశ్యరత్న, చారుగుండ్ల వెంకట లక్ష్మీనారాయణ కొండకి నవరాత్రి నాట్య వైభవం పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, సామినేని ఉదయభాను, సతీమణి సామినేని విమలభాను చేతుల మీదుగా నవరాత్రి నాట్య వైభవం పురస్కారాన్ని అందుకున్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వరద బాధితులకు సహాయార్థం బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి సెంటర్ కొంతమంది సభ్యుల సహకారంతో బుధవారం కేఎల్ రావు పార్కు వద్ద సరస్వతీ ప్లాజా అపార్ట్మెంట్ వద్ద ఆంధ్రప్రదేశ్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ లయన్ అత్తులూరి నాగమల్లేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు చేతుల మీదుగా వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ నాయకులు మధుసూదన్ రెడ్డి, బలివాడ శివకుమార్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవిని దర్శించుకున్న కలెక్టర్ కుటుంబం

దుర్గమ్మను దర్శించుకున్న కలెక్టర్ కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాల ఏడవ రోజు బుధవారం మూలా నక్షత్రం (అమ్మవారి జన్మ నక్షత్రం) రోజున సరస్వతీ దేవి అలంకృత కనక దుర్గమ్మను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న బుద్దా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూల నక్షత్రం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువుతీరిన దుర్గమ్మను బుధవారం టిడిపి నాయకులు, బుద్దా వెంకన్న సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. మూలా నక్షత్రం సందర్భంగా దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించటానికి ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబానికి బుద్దా వెంకన్న ఘన స్వాగతం పలికారు. అనంతరం బుద్దా వెంకన్న అమ్మవారి దర్శించుకున్నారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు బుద్దా వెంకన్నకు అమ్మవారి చిత్రపటం అందజేశారు.

సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : శరన్నవరాత్రుల్లో భాగంగా 7వ రోజైన బుధవారం (ఆశ్వయుజ శుద్ధ సప్తమి) పట్టణంలోని మార్కండేయ బజార్‌లో కొలువైన కనకదుర్గమ్మ శ్రీసరస్వతీదేవిగా దర్శనమిచ్చింది. పట్టణ సమీపంలోని వివిఎస్‌పి క్వార్టర్స్ వద్ద గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా జెఎల్ఎం ఇన్ఛార్జ్ నాగరాజు దంపతులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వివిఎస్‌పి ఉద్యోగ ప్రముఖులు జెవిఎస్‌డి ప్రసాద్, మహిళలు, యాత్రికులు పాల్గొన్నారు.

సాల్వ్ టు మారో విజేతల ప్రకటన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శామ్‌సంగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక పోటీ సాల్వ్ ఫర్ టు మారో 2024 పోటీల విజేతలను ప్రకటించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.ప్రతాప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎకోటెక్ ఇన్నోవేటర్ స్కూల్ ఛాంపియన్‌గా నిలిచిందని, ఉడిపికి చెందిన మెటల్ యూత్ ట్రాక్ ఎన్విరాన్‌మెంట్ ఛాంపియన్‌గా నిలిచిందని తెలిపారు. స్కూల్ ట్రాక్‌లో ఎకోటెక్ ఇన్నోవేటర్ స్కూల్‌కు రూ.25 లక్షలు, ఎన్విరాన్‌మెంట్ విభాగంలో మెటల్ ట్రాక్ సంస్థకు రూ.50 లక్షలు నగదు బహుమతి అందించినట్లు తెలిపారు.

మద్యం షాపులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పరిధిలో 560 అప్లికేషన్లు వచ్చినట్లు సిఐ బి.గురవయ్య తెలిపారు. షాపు నెం 88లో 44, 89లో 38, 90లో 41,91 లో 35 అప్లికేషన్లు, జగ్గయ్యపేట మండలంలో షాపు నెం 92 లో 43, 93లో 52, 94లో 46,,95 లో 53 అప్లికేషన్లు, వత్సవాయి మండలంలో షాపు నెం 96లో 108, 97లో 100 అప్లికేషన్లు దరఖాస్తులు వచ్చినట్లు సిఐ తెలిపారు.

తిరువూరు : తిరువూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపులకు బుధవారం నాటికి 580 టెండర్లు వచ్చినట్లు ఎక్సైజ్ సిఐ వి.వి.వి.ఎస్.వర్మ తెలిపారు. తిరువూరు నగర పంచాయతీ పరిధిలో 4, రూరల్‌లో 2, ఎ.కొండూరు మండలంలో 2, గంపలగూడెం మండలంలో 4, విస్సన్నపేట మండలంలో 4 షాపులు చొప్పున మొత్తం 16 షాపులకు అధిక సంఖ్యలో టెండర్లు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం ఈనెల 11 వరకు టెండర్ల స్వీకరణ గడువు పెంచడంతో ఇంకా టెండర్లు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ నెల 14న ఇబ్రహీంపట్నం రింగ్ రోడ్డు వద్దగల స్వర్ణ ప్యాలెస్‌లో జిల్లా కలెక్టర్ నిర్వహించబోయే లాటరీ కార్యక్రమానికి టెండర్‌దార్లు పాల్గొనాలని సిఐ చెప్పారు.

మైలవరం : మైలవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలాల్లో ఇప్పటివరకు 380 దరఖాస్తులు వచ్చినట్లు మైలవరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. మైలవరం మండలంలో మొత్తం 4 మద్యం షాపులకు గానూ 200, జి.కొండూరులో 4 షాపులకు 120, రెడ్డిగూడెం మండలంలో 2 షాపులకు 60 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల 11వ తేదీ రాత్రి 7 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. 14న ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద స్వర్ణ కన్వెన్షన్‌లో లాటరీ తీయనున్నట్లు చెప్పారు.

శ్రీసరస్వతీదేవిగా మహాలక్ష్మి అమ్మవారు

దర్శించుకున్న రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్‌పర్సన్ అంజనా సిన్హా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంతో భక్తులకు దర్శన మిచ్చారు. మూలా నక్షత్రం కావడంతో తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ సరస్వతి దేవి అలంకారంతో దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్ పర్సన్ అంజనా సిన్హా అమ్మవారిని దర్శించుకున్నారు ఆమెకు దేవస్థానం పాలకమండలి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా మహోత్సవాల సందర్భంగా ప్రతినిత్యం వేలాది మంది భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, తొత్తడి భరత్ కుమార్, పోతిన సాంబశివరావు, ఈది ఎల్లా రాజారావు, పిళ్లా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు పోతిన వెంకట ధర్మారావు, పాల్గొన్నారు.

ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిషత్తు కార్యాలయంలో గ్రామపంచాయతీలలో ఎన్నికైన అన్ని గ్రామ పంచాయతీల నుండి ఉప సర్పంచ్, ఇద్దరు వార్డు మెంబర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమణ మాట్లాడుతూ ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సాధారణ పరిపాలన, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు నిర్వహణ, గ్రామపంచాయతీలో ఆర్థిక నిర్వహణ లాంటి మొదలగు అన్ని విషయాల గురించి అవగాహన కొరకు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల నుంచి ఉప సర్పంచ్ మరియు ఇద్దరు వార్డు మెంబర్లు , ఆర్డబ్ల్యూఎస్ డిఇ దేవానంద్, రెడ్డిగూడెం మండల పంచాయతీ కార్యదర్శులు రామారావు, భాస్కర్, రాజు వెంకటేశ్వర్లు, ఫణి శ్రీ లక్ష్మీనారాయణ, రాజేష్, యువరాజ్, సాయి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రంగాపురంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ఆధ్వర్యంలో రంగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్.సురేష్, మండల వ్యవసాయ అధికారి రెడ్డిగూడెం రైతులకు వివిధ పంటల్లో వచ్చే పురుగులు తెగుళ్ళ పై అవగాహన కల్పించారు. రైతులు వరిలో సుడి దోమ ఆక్కడక్కడ కనబడుతుందని నివారణకు వేప నూనె 1500 పిపిఎం ఎకరాకు లీటర్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు ఇ-పంటలో సాగు చేసిన పంటలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇకెవైసి చేసుకోవాలని సూచించారు. నమోదు చేయించుకోకపోతే పథకాలు అందవని తెలిపారు. పశుసంవర్థక సహాయకులు గాలికుంటు టీకా ఆవశ్యకత వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీల ఉద్యాన విస్తరణ అధికారి శ్రీహరి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

రైల్వే లైను భూసేకరణకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో ఆరు గ్రామాల్లో రైల్వే లైన్ ఏర్పాటు కోసం భూషణ కోసం ప్రతిపాదన కోరినట్లు వీరులపాడు తహశీల్దార్ షేక్ హుస్సేన్ తెలిపారు. అల్లూరి గ్రామంలో 45 ఎకరాల 17 సెంట్లు చెన్నారావు పాలెం గ్రామ రెవెన్యూలో 25 ఎకరాల 76 సెంట్లు గూడెం మాధవరం 5 ఎకరాల ఆరు సెంట్లు జుజ్జూరులో 29 ఎకరాల 82 సెంట్లు నరసింహారావు పాలెంలో 17 ఎకరాల 29 సెంట్లు, పెద్దాపురంలో 50 ఎకరాల 25 సెంట్లు, ఎర్రుపాలెం అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి కావలసిన భూసేకరణ కోసం రైల్వే అధికారులు భూ సేకరణ కోసం ప్రతి పాదనలు పంపించాలని కోరినట్లు వీరులపాడు తహశీల్దార్ షేక్ హుస్సేన్ తెలిపారు.

రైతు బజార్‌లో సబ్సిడీ ధరపై టమాటాలు, ఉల్లి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని రైతు బజార్‌లో వినియోగదారుల కోసం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు ఆదేశాల మేరకు సబ్సిడీ ధరపై టమాటా రూ.50 ఉల్లిపాయలు రూ.35కి అందిస్తున్నట్లు రైతు బజార్ ఎస్టేట్ అధికారి రమణ తెలిపారు.

కవిదాసుకు గుర్రం జాషువా పురస్కారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ చెందిన కవిదాసు ప్రతిభను గుర్తించి ఇటీవల గుంటూరు జిల్లాలో గుర్రం జాషువా 2024 సాహితీ పురస్కారం అందజేశారు. గుంటూరు జిల్లాకు చెందిన దళిత రచయితల సంఘం ఆధ్వర్యంలో దరసం ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞాచారి, దళిత ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి డా.కృపాచారి, దళిత రచయితల సంఘం అధ్యక్షుడు డా ఎం.స్వర్ణలత చేతుల మీదుగా అవార్డును కవిదాసుకు అందజేశారు.

జ్యోత్స్నకు నివాళి

తిరువూరు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అమరావతి బాలోత్సవ్ కార్యదర్శి గుళ్లపల్లి జ్యోత్స్నకు తిరువూరు బాలోత్సవం కమిటీ సభ్యులు ఘన నివాళులర్పించారు. స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆమె చిత్రపటానికి నాయకులు ఎం.హరికృష్ణ, కె.పాపారావులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు పాకాల రామకృష్ణ, పంతంగి శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎ.రవి, బి.వెంకటేశ్వర రావు, చప్పిడి సురేష్, ఎం.ప్రకాశ రావు, వై.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణానికి సరఫరా చేయు ప్రధాన రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రాన్ని మునిసిపల్ కమీషనర్ ఇ.వి. రమణ బాబు బుధవారం పరిశీలించారు. వార్డులలో పంపిణీ అవుతున్న మంచి నీటి సరఫరా అగు అయ్యే సమయా లను అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. జనరేటర్ రూమ్ ను పరిశీలించి, వాటర్ ట్యాంక్‌లో నీటిని తీసుకొని క్లోరిన్ టెస్ట్ నిర్వహించారు. నూతనంగా చేపట్టుచున్న నిర్మాణములను మునిసిపల్ కమీషనర్ పరిశీలించి అనుమతి పొందిన ప్లాన్ కు అనుగుణముగా నిర్మించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ప్రసాద్, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

క్వారీలు, ఎర్రమట్టిపై పెద్దల కన్ను..?

గొల్లనపల్లిలో సగం తవ్వేసిన క్వారీ

పోలవరం కట్ట తవ్విన దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం: మైనింగ్ క్వారీలు... ఎర్రమట్టి కొల్లగొడితే కోట్లు గడించొచ్చు. ప్రకతి సంపదను దోచేసినా ఎవ్వరూ అడగరు. అధికారంలో ఉన్నోళ్ల పాత్ర ఉంటే అధికారులు కూడా అటువైపు చూడరు. అవకాశం చిక్కినంత దోచుకోవచ్చు. ఇదీ కొద్ది రోజులుగా గన్నవరంలో వినిపిస్తున్న మాట. ప్రస్తుతం క్వారీ, పోలవరం మట్టి తవ్వకాలు నిలుపుదల చేశారు. క్వారీలకు అనుమతులు ఇవ్వాలని మైనింగ్ అధికారులను గుత్తేదార్లు కోరితే ప్రభుత్వం నుంచి సిగ్నల్ రావాలని చెబుతున్నారు. దాని కోసం గుత్తేదార్లు ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా అధికారంలో ఉన్నోళ్ల కళ్లు మైనింగ్ పై పడ్డాయని తెలుస్తోంది, అందులో ఉమ్మడి జిల్లాకు చెందిన పెద్దలు, గుత్తేదారులు, ప్రజా నేతలు ఉన్నారని చెబుతున్నారు.

వందల ఎకరాల్లో మైనింగ్ క్వారీలు

గన్నవరం మండలం గొల్లనపల్లి, సావరగూడెం, చిక్కవరం, కొండపావులూరు, పురుషోత్త పట్నం, గోపవరపుగూడెం గ్రామాల్లోవందల ఎకరాల్లో క్వారీలున్నాయి. గత కొన్నేళ్లుగా గుత్తేదారులుక్వారీలు కొల్లగొట్టారు. ఐదు హెక్టార్లు అనుమతులు తీసుకోవడం పది హెక్టా ర్లు తవ్వేసుకోవడం జరుగుతోంది. మైనింగ్ అధికారులకు ముడుపులు చెల్లించి ఇష్టానుసారంగా క్వారీ సంపదను కొల్లగొట్టారనే ఆరోపణలు ఉన్నాయి. కొండల పక్కనే ప్రభుత్వ పట్టా భూములు తక్కువ రేటుకు కొనుగోలు చేసి తవ్వేసారు. పెద్ద గోతులు పెట్టడంతో పశువులు వాటిలో పడి ప్రమాదాలకు గురవుతున్నాయి. మైనింగ్ నిబంధనలు తుంగలో తొక్కి భారీ గోతులు పెట్టి రజ్జీసును తవ్వేసుకుని పోతున్నారు. లక్షల్లో సొమ్మును సంపాదిస్తున్నారు. గుత్తేదార్లు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. అక్రమ మైనింగ్ తవ్వకాలు ఆపాల్సిన రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకోలేదు. ఎందుకంటే వారికీ ముడుపులు చెల్లించారనే విమర్శలు వచ్చాయి.

మందకండెం భూములపై కన్ను

మండలంలోని గొల్లనపల్లి, చిక్కవరం, మెట్లపల్లి కొండలకు మధ్యలో మందకండెం భూమ లు 500 ఎకరాలున్నాయి. మెట్లపల్లి వైపు కొండగట్టు మరో 300 ఎకరాలుంది. ఈభూ ములు లీజుకు తీసుకున్న గుత్తేదారు తవ్వడానికి ప్రయత్నిస్తే ఆయా గ్రామస్తులు గొడవ చేయడంతో ఆగిపోయారు. ప్రకతిని ధ్వసం చేయొద్దని స్థానిక రైతులు పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో గుత్తేదారు సదరు భూముల్ని పెద్దోళ్లకు అమ్మేశారు. కొండల్ని తవ్వేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. రాష్ట్రంలో వైసిపి పోయి టిడిపి అధికారంలోకి రావడంతో మైనింగ్ తవ్వకాలకు బ్రేక్ పడింది. కోట్లుకొల్లగొట్టేందుకు సదరు వ్యక్తులు సిద్ధమవుతున్నారని అంటున్నారు. అయితే క్వారీ తవ్వకాలకు టిడిపి ప్రజా ప్రతినిధుల సహకారం కావాల్సి ఉంటుందనే వాదన ఉంది. గన్నవరంలో ఉన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అక్రమంగా కొండలు తవ్వను అని స్పష్టం చేశారు. గుత్తేదార్లు క్వారీల తవ్వకాలకు సహకరించాలని ఆయన్ను అడిగేందుకు పావులు కదుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తవ్వుతామని చెప్పి తర్వాత అడ్డగోలుగా తవ్వుకుందామని ఆలోచనలో గుత్తేదారులు ఉన్నట్లు సమాచారం. దీంతో గుత్తేదార్లు తాము కొనుగోలు చేసిన భూమిని తవ్వడానికి కొంత సమయం పట్టేలా ఉంది.

పెద్దలు రంగంలోకి

నియోజకవర్గానికి చెందిన, జిల్లాకు చెందిన గుత్తేదారులు, పెద్దలు, పార్టీ నాయకులు రంగంలోకి దిగతున్నారని తెలుస్తోంది. మైనింగ్ క్వారీ తవ్వకాల్లో వాటాలు తీసుకుంటే కోట్లు జేబులోకి వస్తాయని భావిస్తున్నారట. ఇసుక తర్వాత అధిక ఆదాయం వచ్చేది క్వారీల్లోనే, గన్నవరం పరిసర గ్రామాల్లో ఉన్న క్వారీలను కొల్లగొట్టెందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు మొదలెట్టారని తెలుస్తుంది. మైనింగ్ అధికారులు కూడా ఒకే చెబితే వచ్చే రెండు నెలల్లో క్వారీ తవ్వకాలు చేపడతారని తెలుస్తోంది. అయితే తోటపల్లి పరిధిలో క్వారీ తవ్వకాలు సాగుతున్నాయని తెలిపారు. నూజివీడు అధికారపార్టీ నేత సహకారంతో గుత్తేదార్లు క్వారీ తవ్వకాలు చేస్తారని అంటున్నారు. ఆతర్వాత గన్నవరం మండలంలోని గొల్లనపల్లి, కొండపావులూరు గ్రామాల్లోని కొండల్లోకి దిగుతారట. పోలవరం కట్ట పై కొందరి కన్ను పడింది. విజయవాడకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి మట్టి తవ్వకాలకు వెళ్లగా, గన్నవరం నేత అపారని తెలిసింది. అధికారులు వాహనాలు టీజ్ చేయగా, విజయవాడ నేత విడిపించినట్లు తెలిసింది. ఆ ఇద్దరి మధ్య నువ్వా? నేనా అన్న ఫోల్డ్ వార్ జరుగుతుంది. పోలవరం మట్టి కోసం ఎవరికివారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ విషయంలో స్థానిక నేత మాట చెల్లుతుందా? లేదా? అన్నది లేచి చూడాలి. గతంలో క్వారీలు తవ్వుకున్నా వారిలో గుత్తేదార్లతో పాటు రాజకీయ ప్రముఖులు ఉన్నారనే వాదనుంది. ఎవరికి వారుతమ వాటాలు ఫిక్స్ చేసుకుని ప్రకతి సంపదను పంచుకునేం దుకు సిద్ధమవుతున్నారనే విమర్శలున్నాయి. ఈసారి అదే రూట్లో వెళ్లడానికి గుత్తేదార్లు పావులు కదుపుతున్నారట. ప్రకతి సంపదను కాపాడేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆర్‌టిసి కార్మికులపై భారం పడకుండా చూడాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆర్టీసీ బస్సులకు తరచూ వచ్చే మరమ్మత్తులకు అవసరం అయ్యే సామాగ్రి కి అయ్యే ఖర్చుల భారం డ్రైవర్ల మీద పడకుండా చూడాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణను కోరారు. నూతనంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొనకళ్ల నారాయణను బుధవారం మచిలీపట్నంలో సురేష్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి సరిగా లేకపోవడం, ఎక్కువ బస్సులు పాతవి కావడంవల్ల తరచూ మరమ్మత్తులకు గురవుతున్న కారణంగా సామాగ్రి నిర్వహణ భారం డ్రైవర్ల మీద వేయడం వల్ల వాళ్లు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నరన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల కార్మికులు పలు రకాలైన సదుపాయాలను కోల్పోయారన్నారు. ఆర్టీసీ కార్మికులకు వైద్య సదుపాయాలు అందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. గత ప్రభుత్వంలో తొలగించిన వారిని విధుల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సురేష్‌బాబు విజ్ఞప్తి చేశారు.

ఉచిత ఇసుక ఎక్కడ?

ప్రజాశక్తి-రెడ్డిగూడెం

రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం తాము కురిపించిన హామీల జడివానలో ఉచిత ఇసుక కూడా ప్రధానమైనది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అనేది ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉండేది. కానీ అందులో కూడా అనేక రకాలుగా ఆరోపణలు రావడం, తాము వస్తే ఉచితంగా ఇసుక రవాణా చేస్తామని టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఎన్నికల ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల సంబరాలు ఘనంగా చేసుకుంటున్నప్పటికీ ఉచిత ఇసుకపై స్పష్టమ్మైన విధానాన్ని అమలు చేయక పోవడంతో భవన నిర్మాణ కార్మికులు, లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఇటీవల కురిసిన వర్షాలకు రెడ్డిగూడెం మండల పరిధిలో గల వాగులు, సప్లై ఛానల్, పొలాలు, చెరువుల ముఖ ద్వారలలో పెద్ద ఎత్తున ఇసుక మేటలు కట్టి అందుబాటులో ఉంది. ఈ అందుబాటులో ఉన్న ఇసుక స్థానిక ప్రజలు తమ అవసరాల నిమిత్తం పలు రకాలుగా వాహనాల్లో తరలించుకుంటుంటే స్థానిక పోలీసు వారూ, రెవిన్యూ అధికారులు అనుమతుల పేరుతో ఇసుక తరలించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం, వేల రూపాయల జరిమానా విధిస్తూ ఉండటం, దాని ప్రభావం వలన భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోవడం, పనిలేని కారణంగా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందని కొందరు భవన నిర్మాణ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఇసుక ఉచితం అంటూ ఉంటే ప్రభుత్వంలో భాగమైన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఎందుకు కేసులు నమోదు చేస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగులు, వంకలు, చెరువుల ముఖ ద్వారాలు, వరి పొలాలు మొదలైన చోట్ల పెద్ద ఎత్తున వచ్చి చేరిన ఇసుకను స్థానిక ప్రజలు ఉపయోగించుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉచితంగా ఎందుకు సహకరించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని అందుబాటులో ఉన్న ఇసుకను ఉపయోగించుకునే అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

విమానాశ్రయానికి జ్యోత్స్న భౌతికకాయం

ప్రజాశక్తి-గన్నవరం: సీనియర్ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి గుళ్లపల్లి జ్యోత్స్న భౌతికకాయాన్ని బుధవారం గన్నవరం విమానాశ్రయానికి తీసుకొచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, పలువురు న్యాయవాదులు, ప్రజాసంఘాల నాయకులు విమానాశ్రయానికి వచ్చి రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించారు. జ్యోత్స్న భౌతికకాయాన్ని విజయవాడ తరలించారు.

నేటి నుండి రైతుబజార్లలో వంట నూనెల విక్రయాలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పెరుగుతున్న ధరల నియంత్రణలో భాగంగా పౌర సరఫరాల శాఖ ఇప్పటికే రైతుబజార్ల లోని ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరకు అందిస్తున్న కందిపప్పు, బియ్యం విక్రయాలతో పాటు అదనంగా గురువారం నుంచి వంట నూనెలు అనగా సన్ ఫ్లవర్ నూనె మరియు పామొలిన్ నూనెలను మార్కెట్ రేటు కంటే తక్కువ ధరలకు అనగా సన్ ఫ్లవర్ నూనెను లీటర్ పాకెట్ ను రూ.124 చొప్పున, పామొలిన్ నూనెను లీటర్ పాకెట్ ను రూ.114, టమాటా కిలో రూ.50 చొప్పున వినియోగదారులకు సరఫరా చేయడం ప్రారంభించబడినట్లు జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు.కావున వినియోగదారులు కందిపప్పు, బియ్యము, వంటనూనెలు, టమాటాలను నిర్దేశించిన తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎలుకల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-పమిడిముక్కల: ఎలుకల నివారణకు బ్రోమో ఈ లిటిల్ వాడాలని వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని వీరంకిలో పొలాల్లో ఎలుకల నివారణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల: అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు ఆటలతో కూడిన విద్యను అందిస్తున్నామని అంగన్వాడి సూపర్వైజర మన్నే ఝాన్సీ అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో విద్య విషయాల గురించి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆనందకుమారి పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి-పమిడిముక్కల: గ్రామపంచాయతీలో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి తీర్మానాలు చేసి ఆరోగ్యం విద్య పరిశుభ్రంపై దృష్టి పెట్టాలని మండల అభివృద్ధి అధికారి విఠల్‌పాల్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకపాత్ర ఉందని ఆయన అన్నారు. విద్యుత్తు, తాగునీరు, పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మి మోహన్‌రావు, మనోహర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు: తాడిగడపలో ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను బుధవారం పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలోనే రైతుబజార్లకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా తాడిగడపలో ఏర్పాటు చేసిన రైతుబజార్‌ను వినియోగించుకోవాలని కోరారు.

జ్యోత్స్నకు నివాళి

జ్యోత్స్న భౌతికకాయం

నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, ఐద్వా నేతలు కె.శ్రీదేవి, గాదె ఆదిలక్ష్మి, కాజ సరోజ

నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాసు, ప్రజాశక్తి సిజిఎం వై.అచ్యుతరావు

నివాళులర్పిస్తున్న సిపిఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జల్లి విల్సన్, అక్కినేని వనజ

నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు, ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, ఎంఎల్‌ఎలు బొండా ఉమా, గద్దె రామ్మోహన్, జడ్‌పి మాజీ చైర్‌పర్సన్ అనురాధ, మాజీ ఎంఎల్‌ఎ, వైసిపి నేత మల్లాది విష్ణు

నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

కన్నీటి వీడ్కోలు

జ్యోత్స్నగారితో మా ఆత్మీయ అనుబంధాన్ని కలకాలం మదిలో పదిలపరుస్తూ... మహిళా ఉద్యమ నేత శ్రీమతి **గుళ్లపల్లి జ్యోత్స్న** గారి భౌతికకాయాన్ని ఆమె నిర్ణయం ప్రకారం వైద్య పరిశోధనల కోసం నేడు (10-10-2024) మధ్యాహ్నం 3 గంటలకు వారి ఇంటి వద్దనే ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజ్ వారికి అప్పగించటం జరుగుతుంది.

సుంకర రాజేంద్రప్రసాద్ ప్రముఖ న్యాయవాది, బార్‌కౌన్సిల్ మెంబర్, ఐలు అఖిల భారత వర్కింగ్ ప్రెసిడెంట్

సుంకర రాజేంద్రప్రసాద్ శిష్యులు (న్యాయవాదులు)

		వై.అంజనాదేవి	జె. సుహాస్,	ఐ.కనకదుర్గ,
ఎస్.ఎస్.కృష్ణప్రసాద్	కె ఉమాశంకర్	ఎల్.అనిల్‌వెంకటబాబు	వి.ఎస్.కె.చంద్రశేఖర్	కె.రాజేష్
బి సదాసత్యం	కె.క్రాంతి కుమార్	ఎం.ప్రేమలత,	పి.దుర్గేష్	ఎం.శాయిశ్రీ
బొమ్మసాని రవి	ఎ.ప్రవీణ్‌కుమార్	కె.రాధిక	డి.ధనేశ్వరరావు	కె.అంజనా కామేశ్వరి
సప్పా రమేష్‌బాబు	సిహెచ్ వడ్డీకాసులు	జి. జీవనప్రశాంతి	కె.గోపికృష్ణ,	ఎం.హర్షిత
ఎస్‌కె. జిలాని	లంకా సాయి ప్రశాంతి	ఎం. రాకేష్‌బాబు,	ఎస్‌కె.ఆయేషా	సయ్యద్ అల్తాఫ్ అహ్మద్
వల్లభనేని శిరీషారాణి	ఎస్.సునీత దాస్	ఎన్.రామ్ ప్రసాద్,	ఎస్‌కె.నాగూర్‌బాజి,	జన్ను హనుమంతరావు (జడ్జి)
డి అనిల్‌కుమార్	ఎస్.సర్వోన్నతాదేవి	ఆర్.అనూహ్య	ఎస్. హేమనాగరాజు	చిట్టిబొమ్మ ఆశాలత (జడ్జి)

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.